


దినపత్రిక

# సూర్య

www.suryaa.com





## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 16 | మార్చి | 2024 | పేజీలు : 8




# గులాబీలో... అయోమయం..!


హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి15, మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లాలో కారు ఖాళీ కానుందా ! అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో పార్టీ మార్పు నిర్ణయానికే తాము మొగ్గు చూపుతున్నట్లు అధిక శాతం గులాబీ నేతలు చెబుతున్నారు. శుక్రవారం వరంగల్ ఎంపి పసునూరి దయాకర్ సీఎం రేవంత్రెడ్డి ని సచివాలయంలో కలిశారు. ఎంపి పసునూరి దయాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం మిగతా 2లో..

పార్టీ మార్పునకే మెజార్టీ మొగ్గు !

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపి పసునూరి దయాకర్

బిజేపిలోకి మాజీ ఎమ్మెల్యే ఆరూరి

# కాల్వల్లో నీళ్లు రాక రైతుల కండ్లలో కన్నీళ్లు..!



ఎండుతున్న పంటలు

దిక్కుతోచని స్థితిలో రైతన్నలు

సాగు నీటి కోసం ఎదురుచూపు

నీళ్ళు ఉన్నా కిందికి వదిలే వారు లేరు

వారం ఒక వైపు .. మరో వారం మరో వైపు...

నీళ్ళు వదిలినా సాగు కష్టమే - నీటిపారుదల శాఖ అధికారులు

అధికార ప్రజాప్రతినిధులు స్పందించి రైతులను ఆదుకోవాలి...

2 లో

# వరంగల్ ఎంపి సీటు కై సీపీఐ పట్టు

ఢిల్లీలో సిపిఐ అగ్ర నేతలను కలిసిన అభ్యర్థి బీఆర్ లెనిన్

కాంగ్రెస్ అధిష్టానంతో చర్చిస్తున్నాం

సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా

2 లో





# భూపాలపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

11 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

ముగ్గురి పరిస్థితి విషమం

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలింపు

భూపాలపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సు, డీసీఎం వ్యాన్

2 లో

# గులాబీలో..... అయోమయం..!

మొదటి పేజీ తరువాయి..

రాజకీయంగా ఆసక్తి కలిగించింది. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం తనకు వరంగల్ నుంచి పోటీ చేయడానికి మరోసారి అవకాశం కల్పించకుండా కడియం కావ్యకు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎంపి దయాకర్ సీఎం రేవంత్ రెడ్డిని కలవడం హాట్ టాపిక్ మారింది. ఎంపి దయాకర్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ లో చేరడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే గ్రేటర్ వరంగల్ పరిధిలోని కార్పొరేటర్లు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కౌన్సిలర్లు, ఎంపిపిలు, జడ్పిటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేయర్ వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. ఉమ్మడి వరంగల్ డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆయన సతీమణి ఐనవోలు ఎంపిపి మధుమతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ తో పాటు కౌన్సిలర్లు , వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ అంగోత్ అరుణ తో పాటు ఇద్దరు కౌన్సిలర్లు కారు దిగి హస్తం పార్టీలో చేరారు. అదేవిధంగా కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ బిజేపిలో చేరారు. మాజీ ఎంపి సీతారాం నాయక్ బిజేపిలో చేరి మానుకోట ఎంపి అభ్యర్థిగా బరిలో నిలిచారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే బిజేపిలో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. వరంగల్ బిజేపి పార్టీ నుండి ఎంపి గా ఆరూరి బరిలో నిలబడుతారని సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతుంది. ఎంపి పసునూటి దయాకర్ పార్టీని వీడటం దాదాపు ఖాయమైంది. రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా ఉన్న ఓరుగల్లు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఆ పార్టీని వీడుతుండటం కార్యకర్తలో ఆందోళన కలిగిస్తుంది. పార్టీ నుంచి బయటకు వెళ్లే నేతలను బుజ్జగించినా కొనసాగే పరిస్థితి కానరావడం లేదు.

### పార్టీ మార్పునకే మెజార్టీ మొగ్గు...

లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతున్న తరుణంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ సమీకరణలు ఆసక్తికరంగా చోటు చేసుకుంటున్నాయి. వరంగల్ , మహబూబా బాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో రోజుకో తీరుగా రాజకీయ సమీకరణలు చోటు చేసుకుంటున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్లు పార్టీ మారుతుండటంతో ఇక కింద స్థాయి నేతలు, కార్యకర్తలు ఆలోచనలో పడ్డారు. ఇప్పటి వరకైతే పార్టీ మార్పుపై తమతో పూర్తి స్థాయిలోచర్చలు జరపలేదంటునే మరో వైపు ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో తామంతా పార్టీ మార్పునకే మొగ్గ చూపుతున్నామని మెజార్టీ బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఇదే వారి అఖరి నిర్ణయమైతే బీఆర్ఎస్ కు గడ్డు పరిస్థితి ఎదురు కాకత ప్పదు. ఇప్పటికే ఓటమి నైరాశ్యంతో ఉన్న తమకు ఇలా పార్టీ నుంచి ఆశించిన స్థాయి లో పట్టింపు లేక పోవడంతోనే కారును వీడేందుకు సిద్ధమైనట్లు గులాబీ నేతలు చెబుతున్నారు.

# వరంగల్ ఎంపి సీటుకై సీపీఐ పట్టు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 15, మేజర్ న్యూస్: వరం గల్ ఎంపి సీటు కు సీపీఐ పట్టు పడుతుంది. శుక్రవారం ఢిల్లీలో సిపిఐ అగ్రనేతలను అభ్యర్థి బీఆర్ లెనిన్ కలిశారు. ఇండియా కూటమి పక్షాన వరంగల్ సీటు సిపిఐకి కేటాయించాల్సిందిగా కాంగ్రెస్ అధిష్టానాన్ని సీపీఐ కోరుతుంది . ఇండియా కూటమిలో భాగంగా తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోఒక్కో సీటు అడుగుతుండడంతో కాంగ్రెస్ హై కమాండ్ సానుకూలంగా స్పందించే అవకాశం ఉందని సీపీఐ నేతలు తెలిపారు.

### ఢిల్లీలో సిపిఐ అగ్ర నేతలను కలిసిన అభ్యర్థి బీఆర్‌లెనిన్....

సీపీఐ నుండి వరంగల్ ఎంపి స్థానానికి టికెట్ ఆశిస్తున్న బీఆర్ లెనిన్ శుక్రవారం సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్త గూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, జిల్లా కు చెందిన సిపిఐ నాయకులతో కలిసి ఢిల్లీలోని కేంద్ర కార్యాలయం అజయ్ భవన్ లో సిపిఐ జనరల్ సెక్రటరీ డి. రాజా , సెంట్రల్ సెక్రటేరియట్ మెంబర్లు రామకృష్ణ పాండాను బీఆర్ లెనిన్ కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని సిపిఐకి కేటాయించాలని తాము గట్టిగా పట్టుబడుతున్నామని తెలిపారు. ఇండియా కూటమి పక్షాన సీటు కేటాయించా ల్సిందిగా గట్టిగా కోరుతున్నామని, సీటు కేటాయింపు పై కాంగ్రెస్ అధిష్టానంతో చర్చిస్తున్నట్టు, ఎన్నికలకుసంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని బీఆర్ లెనిన్ కు సూచించారు.

## కాల్వల్లో నీళ్ళు రాక

# రైతుల కండ్లలో కన్నీళ్లు...!

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ప్రభుత్వాలు మారిన రైతుల తలరాతలు మారటం లేదు.కాళేశ్వరం కట్టినం, ఫలితం త్వరలో అని గత ప్రభుత్వం అంటే కాల్వలు తవ్వింది మా ప్రభుత్వం అని ప్రస్తుత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న రైతులకు నీటి గోసలు తప్పటం లేదు.కాలువలను గత ప్రభుత్వం పట్టించుకోక పోవటం కారణంగా పిచ్చి,ముళ్ళ మొక్కలు మొలిచి,ఇసుక పేరుక పోయి నీరు తరలింపుకు ఇబ్బందిగా మారింది. కాలువలో ప్రవహించే నీరు పూర్తి స్థాయిలో ప్రవహించాలన్నా చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలన్న కత్తి మీద సామే అని నీటి పారుదల శాఖ అధికారులే అంటున్నారు అంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అనేది అర్థం చేసుకోవచ్చు...



### ఎండుతున్న పంటలు...దిగాలుగా రైతన్న...

నమ్ముకున్న కాలువలో నీరు రాకపోవటంతో వేసిన పంట ఎండిపోవటాన్ని చూసి రైతులు దిగాలు పడుతున్నారు. ఇదివరకు ఉన్న సీజన్ లో నీరు రావడంతో ఈ సారి కూడా వస్తుందనే ఆశతో రైతులు పంట సాగుకు మొగ్గు చూపారు.కాని పంటకు తడి మందం కూడా నీరు రాకపోవడంతో తీవ్ర నిరాశలో రైతులు ఉన్నారు.నీరు వచ్చే చోటుకి వెళ్లి అక్కడ కాపలా ఉన్న వ్యక్తులను బ్రతిమలాడి నీరు పారించుకునే ప్రయత్నం చేసిన కాలువలు సరిగా లేక వారి ప్రయత్నం విఫల ప్రయత్నం అవుతుందని నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

### కాలువలు సరిగా లేవు..నీరు కష్టమే...

వ్యవసాయాధారిత పంట కాలువలు సరిగా లేవని నీటి పారుదల శాఖ అధికారులు అంటున్నారు. డిబిఎం- 40 కాలువ పారకం సుమారు 3000 క్యూసెక్కులు అని కాని 500 క్యూసెక్కుల నీరు కూడా రావటం లేదని అంటున్నారు.ఒకవేళ నీరు వస్తే చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలంటే క్రాస్ రెగ్యులేటర్ ను ఉన్నతాధికారులు సహకారంతో ఉపయోగించాలి అంటున్నారు.ఒక వారం తొర్రూరు వైపు, మరొక వారం గుండెంగ వైపు నీటి విడుదల ఉంటుందని అధికారులు అంటున్నారు.శనివారం నుండి వారం రోజుల వరకు నీటి విడుదల ఉండొచ్చని అధికారులు అంటున్నారు.

### ఉన్న 7 టిఎంసిలు త్రాగు నీటికే...

కరీంనగర్ జిల్లాలో ఎల్ఎండి నుండి నీరు రావాల్సి ఉందని కాని అక్కడి నుండి నీరు వచ్చే పరిస్థితి లేదని అధికారులు అంటున్నారు.ఎందుకంటే ఎల్ఎండిలో నీటి నిల్వ 7 టిఎంసిలే ఉన్నాయని ఆ నీటిని త్రాగునీటికి కేటాయించినట్లు అధికారులు అంటున్నారు.ఈ కేటాయింపు మూలంగా సాగునీటికి నీరు మళ్ళించడం ఇక కష్టమే అనేలా పరిస్థితి తయారు అయ్యింది.సాగు నమోదులో అధికారుల నిర్లక్ష్యం రైతులు ఏ పంట వేస్తున్నారు..కాలానికి ఏ పంట అణువు అనే సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ఒకింత విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు.రైతులంతా పంటలను బావుల ద్వారానే పండిస్తున్నారు అని, అలానే నమోదు చేశామని ఏఈవో సంపత్ తెలిపారు.కాని వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. వాస్తవ పరిస్థితులను నమోదు చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అనేది తెలియాల్సి ఉంది.

### నీరు అందించకపోతే రైతాంగం ఆగమే...

ప్రస్తుత పంట కాలానికి అధికారులు స్పందించి నీరు అందించక పోతే రైతాంగం కష్టాల్లో పడాల్సి వస్తుంది.ఎందుకంటే పంట పొట్ట దశకు చేరుకుని చివరి దశలో ఉంది.అధికారులు నీటి విడుదల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి రైతులను ఆదుకునే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# భూపాలపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి, మార్చి 15 మేజర్ న్యూస్: భూపాలపల్లి జాతీయ రహదారిపై శుక్రవారంఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఆర్టీసీ బస్సు డీసీఎం వ్యాన్ ఎదురెదురుగా ఢీకొన్నాయి ఈసంఘటనలో సుమారు 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. అతివేగం డ్రైవర్ల నిర్లక్ష్యంతో జాతీయ రహదారి 353 సీ అడవి మల్లంపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆర్టీసీ బస్సు, డీసీఎం వ్యాను ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సు వ్యాన్ నుజ్జునుజ్జయ్యాయి. ఆర్టీసీ బస్సు కాళేశ్వరం నుంచి పరకాలకు వస్తుండగా భూపాలపల్లి నుండి కాటారం వైపు వెళ్తున్న డీసీఎం అతివేగంగా వచ్చి బస్సును ఢీకొంది. ఈ ప్రమాద ఘటన సమయంలో బస్సులోని సుమారు 30 ప్రయాణికులు ఉండగా బస్ డ్రైవర్ తో సహా 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించి క్షతగాత్రులను భూపాలపల్లిలోని జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో లక్ష్మీ, రాజేశ్వరి, రాజయ్య, శ్రీనివాస్, సంధ్యరాణి, సమ్మయ్య, సుజాత, లక్ష్మీ, సమ్మక్క లావణ్య ఉండగా ప్రస్తుతం వారిలో ముగ్గురు పరిస్థితి ఆందోళనకంగా ఉండగా అందులో







సమ్మక్క, లావణ్య ఇద్దరిని మెరుగైన వైద్య సేవల నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు రిఫర్ చేయగా 9 మందికి ఇక్కడ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా ప్రధాన ఆస్పత్రి సుపరింటెండెంట్ డాక్టర్ కోడూరి నవీన్ కుమార్ తెలిపారు. కాగా సమాచారం అందుకున్న భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సకాలంలో వైద్యులు స్పందించి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించారు.



# బాధ్యతగా ప్రతి ఒక్క వినియోగదారుడు తన హక్కును వినియోగించుకొని సేవలను పొందాలి



## అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

మహబూబాబాద్, రూరల్, మార్చి15, మేజర్ న్యూస్ (సూర్య):ప్రపంచ వినియోగదారుల దినోత్సవం -మార్చి 15 ,2024 సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ ఆద్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ ముఖ్య అతిధిగా పాల్గొని వినియోగదారుల కొరకు న్యాయపరమైన మరియు బాధ్యతయుతమైన కృత్రిమ మేధస్సు అంశం పైన, వినియోగదారుల పరిరక్షణ చట్టం వివరాలు, సేవలు,ఫిర్యాదులు,భాద్యతలకు సంబంధించిన కర పత్రాన్ని విడుదల చేసి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భాద్యతగా ప్రతి ఒక్క వినియోగదారుడు తన హక్కును వినియోగించుకుని సేవలను పొందాలని అన్నారు.2020 సంవత్సరం లో జిల్లాలో కలెక్టరేట్ లో వినియోగదారుల సమాచార కేంద్రం (పిసిఐసి) ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం వినియోగదారుల కొరకు న్యాయపరమైన మరియు బాధ్యతయుతమైన కృత్రిమ మేధస్సు అంశాన్ని పొందుపరచడం జరిగిందని, వినియోగదారుల రక్షణ చట్టం. 2019, వినియోగదారుల హక్కులు, వినియోగదారుల బాధ్యతలు మరియు జిల్లా వినియోగదారుల ఫిర్యాదులు, పరిష్కారాలు మొదలగు అంశములు విపులంగా వివరించడం జరిగింది. వినియోగదారుల చైతన్యము కొరకు సురక్షితమైన, నాణ్యమైన సరకులు, సేవలు పొందే హక్కు ప్రతి ఒక్క వినియోగదారునికి ఉంటుందని, అందులో ఏదైనా పొరపాట్లు, నష్టం జరిగితే వాటికి సరైన న్యాయం పొందేందుకు ఫిర్యాదు చేసే హక్కు ఉంటుందని, దానికి వినియోగదారుల చట్టం ఉందని ఈ చట్టం ద్వారా వినియోగదారుల సమస్య పరిష్కారం చేసి నష్ట పరిహారం ఇప్పించేందుకు వినియోగదారుల ఫోరమ్ పని చేస్తుందన్నారు. ప్రతి వినియోగదారుడు ఈ చట్టాన్ని ఉపయోగించుకుని అవగాహన పెంచుకొని తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క వినియోగదారుడు బయట తను



కొనుగోలు చేసే ప్రతి ఒక్క వస్తువు నాణ్యమైనదా అని ప్రశ్నించే విధానాన్ని కలిగి ఉండాలని, దీని ద్వారా ఏదైనా సమస్యకు పరిష్కారం పొందేందుకు ఈ యొక్క చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వినియోగదారులు వ్యక్తిగతంగా మోసాలకు గురి కావద్దని, నాణ్యమైన సరుకులకు పబ్లిసిటీ అవసరం ఉండదని, వినియోగదారులు గ్రహించి ఖచ్చితంగా సరుకులను కొనుగోలు చేసినపుడు వాటికి సంబంధించిన బిల్లులను తీసుకోవాలని, ప్రతి వస్తువుపై ఎక్స్పైరీ తేదీని గమనించాలని ప్రజలు ఇటువంటి విషయాలను అవగాహన కలిగి ఉండాలని ఈ విషయమై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, హార్టికల్చర్ అధికారి మరియన్న, లీగల్ మెట్రాలజీ అధికారి విజయ్ కుమార్, డిసిఐసి ఇంచార్జి వి.సుధాకర్, ఛైర్మెన్ జాన్, జనరల్ సెక్రటరీ మైసా శ్రీనివాసులు,మహ-బాదు వినియోగదారుల సంక్షేమ సంఘాలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



పర్వతగిరి (మార్చి 15సూర్య న్యూస్: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రిమండలిలో ఆమోదం తెలిపిన సందర్భంగా పర్వతగిరి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులందరూ కలిసి పర్వతగిరి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు దారం పూర్ణచందర్ మాట్లాడుతూ అట్టడుగున ఉన్న ఆర్యవైశ్యులను సహాయ సహకారాలు అందించడం కోసం ఈ కార్పొరేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ నిరుపేదల ఆర్యవైశ్యుల గూర్చి ఆలోచింప చేయలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసిందని కొనియాడారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు బిక్షపతి దారం రాము సుబ్రహ్మణ్యం దారం సోమనాదం దొడ్డ రమేష్ ప్రసాద్ దారం కృష్ణమూర్తి దారం సోమనాదం ధర్మిని యాకాంబరం సంతోష్ రవి సత్యనారాయణ దొడ్డ లక్ష్మీనారా యణ ఈగ శ్రీను దేశ్ రాం తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు



పర్వతగిరి (మార్చి 15) సూర్య న్యూస్: పర్వతగిరి మండలానికి నూతనంగా విచ్చేసిన పర్వతగిరి ఎస్సై గుగులోతు వెంకన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ బి తండా గ్రామపంచాయతీ నాయకులు కిషన్ నాయక్ మాలోతు రవి నాయక్ మాలోతు శ్రీను నాయక్ గుగులోతు రమేష్ నాయక్ గుగులోతు చాంప్లా నాయక్ జాటోతు కిషన్ నాయక్ భూక్య హత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే రామచంద్రునాయక్ లక్ష్యం

## సీరోల్ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి



సీరోల్ మార్చ్ 15 మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ సహకారంతో మంజురైన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సీరోల్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, కాంపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు గండ్రాతి సత్యం, ఉపాధ్యక్షులు రేపాల వెంకట వీరయ్య. సీరోల్ మండలం కాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో ఎమ్మెల్యే సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధుల నుండి మంజూరైన 15 లక్షల సీసీ రోడ్డు పనులను నేడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారి రాజమణి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ గారి , సహకారంతో అనేక సీసీ రోడ్లు,సైడ్ కాలువలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని,మండల ప్రజల సహాయ సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రఘువీర్, కరోబార్ రాగం బాబు, బిల్యానాయక్ తండ మాజీ సర్పంచ్ కేలోత్ సురేష్, ఎంపిటిసి బోడ మంగ్య నాయక్ ,కొత్తకొండ.అనిల్, పొద్దుటూరి. సత్యనారాయణ, రేపాల.వెంకన్న, గోల్కొండ వీరన్న, జోగి నరేష్, జక్కోజు రమేష్, మాజీ ఎంపిటిసి చింతమల్ల పెద్ద మల్లయ్య, పులుసాని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయపోరాటంలో జర్నలిస్టు ముఖేష్‌కు అండగా నిలుస్తాం

## టివిబిజెఎ జిల్లా అధ్యక్షులు గుండోజు శ్రీనివాస్

మహబూబాబాద్, టౌన్, మార్చి15, మేజర్ న్యూస్ (సూర్య): జర్నలిస్ట్ వీరంటి ముఖేష్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుండోజు శ్రీనివాస్ అన్నారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున జర్నలిస్ట్ ముఖేష్ పై జరిగిన దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో భౌతిక దాడులు సరైనవి కావని సమస్యల పరిష్కారం కోసం రాజ్యాంగం మనకు ఎన్నో హక్కులను, చట్టాలను కల్పించబడ్డాయని వాటిని సరైన రీతిలో వినియోగించుకుని సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. జర్నలిస్టు ముఖేష్ పై జరిగిన దాడిని ప్రజాస్వామిక చర్యగా భావిస్తున్నామని, న్యాయ పోరాటంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ తరుపున ముఖేష్ కు అండగా నిలుస్తామని తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు బండోజు ఉపేంద్రా చారి మాట్లాడుతూ జర్నలిస్ట్ వీరంటి ముఖేష్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని న్యాయపోరాటంలో ముఖేష్ కు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నాయకులు రావూరి ప్రశాంత్, అనుపోజు పూర్ణచంద్ర రావు, ఎర్రోజు అశోక్, జుజ్జూరి పవన్ పాల్గొన్నారు.



# కాలనీలో ఉన్న మౌలిక సమస్యలు పరిష్కరించాలి



## సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ

మహబూబాబాద్, టౌన్, మార్చి15, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని కాలనీలలో మౌలిక సమస్యలు పరిష్కరించాలని సర్వే చేసిన ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని, కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, రోడ్లు, సైడ్ కాలువలు మరమ్మతులు చేపట్టాలని, కాలనీలలో స్కూల్స్, అంగన్ వాడి సెంటర్లు ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్లతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ఓసి క్లబ్ నుండి నెహ్రూ సెంటర్ గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ఖాళీ బిందెలతో భారీ ప్రదర్శన ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమమును ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పేద ప్రజలు కాలనీలను ఏర్పాటు చేసుకొని జీవనము కొనసాగిస్తుండగా గత సంవత్సరము మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్లు కేటాయిస్తామని సర్వేలు చేసి నేటికీ ఇంటి నెంబర్లు కేటాయించకపోవడంతో కాలనీలలో కరెంటు సౌకర్యం రోడ్లు, సైడ్ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వేసవికాలం ప్రారంభ దృష్ట్యా కాలనీలలో నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అధికారులు వెంటనే చొరవ చూపి సర్వే చేసిన ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించాలని కాలనీలలో మౌలిక సమస్యలు తక్షణం మంచినీటి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

పరిష్కరించని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ తెలబోయిన లక్ష్మయ్య అధ్యక్ష వహించగా పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్కే బాబన్న, డివిజన్ కార్యదర్శి హెచ్ లింగన్న లు మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్వే చేసిన ఇండ్లకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డివిజన్ పట్టణ నాయకులు సామ పాపయ్య, పర్వత కోటేష్, ఎండి జబ్బార్, కుక్కమూడి యాకన్న, గుండెల కృష్ణ, ఎండి కవిత, కళ్యాణి, అనిత కల్పన, ఉమా, జయ, లచ్చమ్మ, మంగమ్మ, వెంకటమ్మ వేణు, సుజాత, మంజుల, హైమా, దుర్గా తదితరులతో పాటు 300 మంది కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులచే తల్లిదండ్రుల పాదపూజ



పర్వతగిరి( మార్చ్ 15) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని ఆర్.డి.ఎఫ్ కల్లెడ హైస్కూల్ నందు 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల పాదపూజ మరియు హాల్ టికెట్ పంపిణీ కార్యక్రమం చాలా ఘనంగా శుక్రవారం రోజున నిర్వహించారు. తల్లిదండ్రులందరు పిల్లలు పాదలను జలాలతో మరియు పూలతో పూజ చేయగా, తమ పిల్లలను అక్షింతలతో అశీర్వదించి హల్టికెట్స్ వారి పిల్లలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అశోక చారి మాట్లాడుతూ 10వ తరగతి వ్రాయబోయే విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశీర్వాదంతో మరియు ఉపాధ్యాయుల సహకారంతో మంచి గ్రేడ్స్ సాధించా లని ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , ఉప ప్రధానోపాధ్యాయులు మహేందర్ కోఆర్డినేటర్స్ అనిల్, సంతోష్, రమేష్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ఆశీర్వదించడం జరిగింది.

## సీఎం రేవంత్ చిత్రపటానికి పద్మశాలీల పాలాభిషేకం



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మొట్టమొదటిసారిగా తెలంగాణలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు పట్టణ పద్మశాలీలు స్థానిక అంబేడ్కర్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే మాధవ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా స్వీట్లు పంచి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పెండెం శివానంద్ మాట్లాడుతూ పద్మశాలీల కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా అసంఘటిత సంఘటిత కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్నే బాగ్ లింగం, అందె వెంకటేశ్వర్లు, రచ్చ శ్రీనివాస్, గాజుల రమేష్, మార్కండేయ కాలనీ కార్యదర్శి బాల్నే సుభాష్, కూచన రవీందర్, మనోహర్, టాక రాజు, చిందం ప్రశాంత్, జడల శ్రీనివాస్, సామల ప్రశాంత్, కోట పురుషోత్తం, రవీందర్ బలబద్ర శ్రీనివాస్, రామా జగన్, మల్లేశం కూచన ప్రసాద్,ప్రకాష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరమార్శ



పర్వతగిరి (మార్చి 15) సూర్యా న్యూస్: పర్వతగిరి మండలం తురకల సోమవారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గడ్డం వీరస్వామి వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరామర్శించారు. మండల్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం బాబు తండ్రి వీరస్వామి మరణించడం గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. గడ్డం బాబు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేశారని వారి కుటుంబానికి ప్రభుత్వం పరంగా పార్టీ పరంగా అండగా ఉంటామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాందాడపు భూషయ్య గారు జిల్లా కనకయ్య మాజీ ఎంపిటిసి ఎస్.కె మహ్మద్ అలీ మాజీ సర్పంచులు రేణుక నాగయ్య బాల మల్లేశం దేవేందర్ రావు సోమవారం గ్రామపటి అధ్యక్షులు గుగులోతు పంతులు నాయక్ ఎంపీటీసీ సరోజన లక్ష్మీ నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ మండల ఎస్సీ సెల్ నాయకులు చల్ల వెంకటేశ్వర్లు మైనార్టీ సెల్ నాయకులు ఎండి పాషా అక్బర్ బాషా నవీన్ కుమార్ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ములుగు పట్టణ అభివృద్ధి లక్ష్యం

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 15 (మేజర్ న్యూస్) : ములుగు పట్టణ అభివృద్ధి తమ లక్ష్యమని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జాతీయ రహదారి నుండి అయ్యప్ప టెంపుల్ వరకు ఆరు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతేకాక వీవర్స్ కాలనీలో రెండు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు, పట్టణంలోని బృందావన కాలనీలో 14 లక్షల వ్యయంతో సైడ్ కాలువల డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ములుగు పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పాటుపడుతున్నామని రానున్న రోజుల్లో రాష్ట్రంలోనే ములుగును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు జానమ్మ, గడ్డమీద భాస్కర్, తక్కలపల్లి రామారావు, చింతరాజు, గణేష్, శ్రీను, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



## తక్షణమే గీత కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

### మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్థుల సంక్షేమం కోసం గీత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట లోని సర్వాపురంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 16 కులాలకు కార్పొరేషన్ లు, సొసైటీలను ఏర్పాటు చేసిందన్నారు. గౌడ సామాజిక వర్గానికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు తీసుకెళ్లడానికి గీత కార్పొరేషన్ ఏర్పాటు వల్ల సాధ్యమౌతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం గౌడ కులస్థులకు మోసం చేసినట్లు గానే ప్రస్తుత తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిపెస్టోలో ప్రకటించినట్లు గా హామీలు అమలు చేయాలన్నారు. జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ అమలుచేయక పోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి, చైర్మన్ ను నియమించి,5 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, నాతి శోభన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా

# చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



మంగపేట, మార్చి 15, సూర్య(మేజర్ న్యూస్):ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా 3 నెలల పాటు గ్రామ పంచాయితీ, మిషన్ భగీరథ, ట్రాన్స్కో అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను సూచించారు. శుక్రవారం మంగపేట మండలం లోని రైతు వేదికలో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ పి.శ్రీజ తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 3 నెలలపాటు నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. త్రాగునీటిని వృధా చేయవద్దని, ఇల్లు శుభ్రం చేసుకునెందుకు, ఇతర పనులకు త్రాగునీటిని వాడవద్దని, వీటికి ముడి నీటిని వాడాలని కోరారు. లీకేజీలు వెంటనే అరికట్టాలని అధికారులను ఆదేశించారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. అవసరం ఉన్న చోట హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్ ద్వారా నీటి ని అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవిలో విద్యుత్ సమస్య రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నచో తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎం పి డి ఓ కార్యాలయం లో పోషన పక్షంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ఈ సందర్భంగా కలెక్టర్ తల్లుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో



దొరికే మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. తల్లి గర్భం నుంచి మొదలుకొని బిడ్డకు రెండు సంత్సరాలు వచ్చేవరకు మంచి పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, తాహాసిల్దార్ వీరస్వామి, ఆర్ డబ్లు ఎస్ సిఈ శ్రీనివాస్, సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ మిషన్ భగీరథ కే. మల్లేష్, ఈఈ మాణిక్య రావు, మండల ప్రత్యేక అధికారి తుల రవి, డి డ బ్లుఓ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల హక్కు చట్టాలపై అందరు అవగాహన పెంపొందించుకోవాలి

### ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 15 (మేజర్ న్యూస్): వినియోగదారులు వినియోగదారుల హక్కు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి అని జిల్లా ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల కొరకు న్యాయమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు అనే థీమ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ వినియోగదారులు అనేక విషయాలలో వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య ఉత్పన్నమైన సమయంలో ఎవరిని సంప్రదించాలో తెలియక అయోమయానికి గురవుతున్నారని వినియోగదారులు ములుగు జిల్లాలోని వినియోగదారులు వస్తువులు క్రయవిక్రయాలు చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తిన మోసానికి గురైనా జిల్లా వినియోగదారుల ఫోరం ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, లీగల్ మెట్రాలజి అధికారి శ్రీలత, మార్కెటింగ్ శాఖ అధికారి సుచిత్ర, ములుగు తహశీల్దార్ విజయ భాస్కర్, డిసిఐసి అధ్యక్షుడు సిహెచ్ మల్లయ్య, డిసిఐసి కోశాధికారి సంఘ రంజిత్, జిల్లాలోని రేషన్ డీలర్స్, గ్యాస్ డీలర్స్, పెట్రోల్ బంక్ , మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన విశ్వబ్రహ్మణుల బతుకులు మారలే

### రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బొగోజు నాగేశ్వరా చారి



కేసముద్రం, మార్చి 15, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వాలు మారిన తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రహ్మణుల బతుకులు మారలేదని కేసముద్రం మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బొగోజు నాగేశ్వరా చారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదలచేసి అనంతరం నాగేశ్వర చారి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం విశ్వబ్రహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. పుట్టిన పసి బాలుడి బొడ్డు కోసే కత్తి నుండి మరణించి నప్పుడు ఉపయోగించే సామాగ్రి తయారు చేసేది విశ్వబ్రహ్మణ కులస్తుమని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విశ్వకర్మ వారసులం విశ్వబ్రహ్మ ణుల జీవితాలు బాగుపడతాయని ఆశించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి అమరులైన వారిలో శ్రీకాంతాచారి తో పాటు మరెందరో ఉన్నారని నాగేశ్వర చారి తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభు త్వం పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించినప్పటికీ విశ్వబ్రహ్మణుల సంక్షేమం కోసం ఏమి చేసింది లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వా లు మారితే మా బతుకులు మారుతా యని ఆశించిన తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రహ్మణు లకు మాత్రం నిరాశ మిగిలిందని నాగేశ్వర చారి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్ర పాలకులు ఉన్నప్పుడు కనీసం విశ్వబ్రహ్మణుల కుల వృత్తికి ఉపయోగపడే పనిముట్లు, మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని, ఇప్పటికే ఆయా పల్లెటూర్లలో విశ్వబ్రహ్మణుల కులవృత్తి పైన ఆధారపడిన విశ్వబ్రహ్మణుల కుటుంబాలు తినడానికి తిండి లేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని , సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విశ్వబ్రహ్మణు లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ వ్యవహారాల ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చొరవ చూపి విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి,ఆయా మంత్రుల దృష్టికి తీసుకువెళ్లాలని స్వర్ణకారుల సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు బోగోజు నాగేశ్వర చారి కోరారు.



## మృతుడి కుటుంబానికి పరామర్శ

### నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ శుక్రవారం పరామర్శించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూడు పూలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న గోపాల్ నాయక్ మృతుడి స్వగృహానికి వెళ్లి మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుమారుడు మూడు వెంకన్నను పరామర్శించి ప్రగడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేశ్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, నాయకులు బోనగిరి స్వామి, వీరు నాయక్, బోనగిరి సారయ్య, గడ్డి భద్రు, బాలు నాయక్, ఖయాజ్, వీరు, పోటీయా నాయక్, తేజావత్ శివ, సంతోష్, రాజు, స్వామి, కొమ్మాలు, కట్టస్వామి, ఈర్య నాయక్, గోనియా, భద్రు, వీరు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా పాటించాలి: ఎస్ఐ రఘుపతి



ఖానాపూర్ మర్చి 15, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండ లంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు స్థానిక ఎస్ఐ రఘుపతి జాగ్రతలు తగు సూచనలు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఒంటి పూట బడి శుక్రవారం నుండి ప్రారంభం ఐనవి కావునా విద్యార్థులు పాఠశాలలు వెళ్లి రాగానే విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ఇళ్ళలోనే ఉండే విదంగా చూడాలి, ఎందుకనగా ఎండలో తిరగడం బావులు, వాగులు, చెరువులలో ఈతల వెళ్లి ప్రమాదాలు కొనితెచ్చుకుంటారు. అల వెళ్లకుండా విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి. ఉష్ణోగ్రత తీవ్రత ఎక్కువగా ఉండటం వలన బయట తిరగకుండా ఇళ్ళలోనే ఉంటూ జాగ్రతలు తీసుకోవాలని వారు తల్లిదండ్రులకు తెలిపారు.

## పెళ్లిరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం



మంగపేట, మార్చి 15, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి బండపల్లి రవి మంజుల పెళ్లి రోజు సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరి భా వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ట్రస్ట్ గౌరవ సలహాదారులు సయ్యద్ బాబా, కళ్ళెబోయిన సురేష్, ఉపాధ్యక్షులు కస్వాముకుందం, కార్యదర్శి ఆత్మకూరి సతీష్, ప్రచార కార్యదర్శులు మహమ్మద్ ఇంతియాజ్, గగ్గూరి మహేష్ మరియు కస్తూరి భా వృద్ధాశ్రమం చైర్మన్ మహిళా మండల అధ్యక్షురాలు కొమరగిరి సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## అదనపు కలెక్టర్ పి. శ్రీజ

మంగపేట, మార్చి 15, సూర్య(మేజర్ న్యూస్):ప్రభుత్వ హాస్పిటల్ లలో మెరుగైన వైద్య సేవలు అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీజ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వైశాలి విధులలో ఉండగా వారిని ప్రతి నెల ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, మొదలగు వివరాలు అడిగి తెలుసుకున్నారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రసవాలు జరిపే గదిని పరిశీలించారు. వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా రిఫ్రిజిరేటర్ మిషన్ మరియు టీకాలు గురించి పరిశీలించారు. చిన్నారులకు అందించే వ్యాక్సిన్సు వాటిని పరిశీలించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు లబ్ధిదారుల విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. తప్పనిసరిగా సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. అత్యవసర మందులు నిల్వలు చేసుకోవాలని, ఫార్మసీ స్టోర్ మరియు ఫార్మసీ నిర్వహించే స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి ఆరోగ్య మహిళా ప్రోగ్రాం నిర్వహించే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమలాపూర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో అందిస్తున్న సేవలు గురించి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మౌనిక ను అడిగి వివరాలు తెలుసుకున్నారు ఆశాలు ఎంతమంది పనిచేస్తున్నారు, గర్భిణీ స్త్రీల టార్గెట్లు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు . ఔట్ పేషెంట్ రికార్డ్స్ అటెండెన్స్ రికార్డ్స్ పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు ట్రీట్మెంట్ ఇచ్చే విధానము రక్తపోటు ఉన్నవారికి మరియు హిమోగ్లోబిన్ టెస్టులు చేస్తున్నారా లేదా బాలింతలకు అందిస్తున్న సేవలు గురించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్వప్నిత, డాక్టర్ పద్మ, డాక్టర్ సిరాజ్ మరియు ఫార్మసిస్ట్ సంధ్య, స్టాఫ్ నర్స్ త్రివేణి, ల్యాబ్ టెక్నీషియన్ లలితా రాణి మొదలగు వారు విధులలో ఉన్నారు.





## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సభ్యుల సేవా కార్యక్రమాలు



తొర్రూర్ మార్చ్ 15 మేజర్ న్యూస్ (సూర్య): వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ శైలజ అన్నారు. శుక్రవారం వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు వేమిశెట్టి జగదీష్ లత వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ .పెన్నులు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ఆదుకోవడం అభినందనీయం అన్నారు. పాఠశాలలో అతిథులు వచ్చినప్పుడు కుర్చీల కొరత ఉందని. ప్రిన్సిపల్ తెలపగా తప్పకుండా కుర్చీలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తొర్రూర్ కార్యదర్శి చౌడవరపు రాము. వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు రాలు దారం గాయత్రి మధు వాసవి యూత్ క్లబ్ సెక్రటరీ నిఖిల్. కోశాధికారి అఖిల్ సభ్యులు మధు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి కరకట్ట ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కి వినతి



మంగపేట, మార్చి 15, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట గోదావరి కరకట్ట నిర్మాణం ఏర్పాటు చేయాలని శుక్రవారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గుగ్గిళ్ల సురేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరకట్ట ఏర్పాటుకు 137 కోట్లు మంజూరు అయ్యాయని గత పది సంవత్సరాలనుండి ప్రభుత్వం చెప్పుతూనే ఉన్నది కానీ ఇప్పటి వరకు పనులు మాత్రం మొదలు పెట్టడం లేదని అన్నారు. ప్రతీ ఏటా గోదావరి ముంపు వల్ల పొదుమురులోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వర్షాకాలం వచ్చినప్పుడల్లా పోదుమూరులోని దళితులను తీసుకెళ్లి స్కూల్లలో ఉంచుతున్నారు కానీ కరకట్ట ఏర్పాటుకు మాత్రం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో గల ఎంపిడిఓ కార్యాలయం పక్కన ఉన్న స్థలంలో బస్టాండ్ నిర్మాణం కోసం 51 లక్షలు మంజూరు అయిన ఇప్పటి వరకు కూడా పనులు మొదలు పెట్టలేదని అన్నారు. వెంటనే స్పందించి కరకట్ట మరియు బస్టాండ్ నిర్మాణ పనులు మొదలైయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఏటూరు నాగారం సబ్ డివిజన్ ఏ.ఎస్. పి.గా గీతే మహేష్ బాబా సాహెబ్



ఏటూరునాగారం మార్చి 15. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం సబ్ డివిజన్ నూతన ఏ.ఎస్పీ గా గితే.మహేష్ బాబాసాహెబ్ శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టారు.వీరి స్వస్థలం మహారాష్ట్ర రాష్ట్రం.. బ్యాచ్ 2020 ఇండియన్ పోలీస్ సర్వీస్. సిరిశెట్టి సంకీర్త్..అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొంది తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గారి ఏ. డి. సి. గా బాధ్యతలు చేపట్టారు.

## ఎస్డీఎఫ్ నిధులతో బోర్లకు శంకుస్థాపన

భీమదేవరపల్లి మార్చి 15 (సూర్య మేజర్ న్యూస్) ఎస్ డి ఎఫ్ నిధులతో బోర్లకు పలు గ్రామాల్లో శంకుస్థాపన ఆయా గ్రామాల నాయకులు చేశారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో త్వరలో ఎలక్షన్ కోడ్ రానున్నందున మండలంలోని 10 గ్రామాల్లో బోర్లు వేయుటకు ఎస్డీఎఫ్ నిధులు మంజూరైనట్లు మండల అధికారులు తెలిపారు. అదేవిధంగా మండల అభివృద్ధి నిధులతో పలు గ్రామాల్లో సిసి రోడ్లు , బోర్లు వేయుటకు ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు మాడుగుల ఏఙ్రా ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు.అందులో భాగంగా మండలంలోని గట్ల నర్సింగాపూర్ , బోల్లోనిపల్లి , చంటయ్యపల్లి ముస్తాపూర్ తదితర గ్రామంలో నూతనంగా బోరు , సిసి రోడ్లు వేయుటకు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంతుల నరేందర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి ఓదెలు, గుర్రాల భాస్కర్ రెడ్డి, కాఊత వీరారెడ్డి, పందిళ్ళ రాజిరెడ్డి,గుర్రాల మహేందర్ రెడ్డి ,కోల సంపత్ ,కంతుల బిరేందర్, కర్ణ కంటి వినయ్ కుమార్, భూక్య రమేష్, పైడిపల్లి కుమార్, భూక్య శ్రీకాంత్ ముప్పు సాయి, తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలపై అవగాహన కలిగి ఉండాలి

### గౌతమ్ జూనియర్ కళాశాల డైరెక్టర్ ధనుంజయ్ గౌడ్

హనుమకొండ టౌన్, మార్చి 15, మేజర్ న్యూస్ : నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలపై అవగాహన కలిగి ఉండాలని గౌతమ్ జూనియర్ కళాశాల డైరెక్టర్ ధనుంజయ్ గౌడ్ అన్నారు. శుక్రవారం కళాశాల ఫేర్వెల్ పార్టీని హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో చదువుతోపాటు అన్య రంగాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు శ్రీకాంత్, సంతోష్, లక్ష్మణ్, పరశురాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ వీడ్కోలు సమావేశం



ఖానాపూర్ మర్చి 15, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంలోని ఎంపీపీ ప్రకాష్ రావు అధ్యక్షుతన ఆత్మీయసమ్మేళం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుమన వాణి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరంగా మండలని అభివృద్ధి బాటలో నడిపి జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకువచ్చే అందుకే నాకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు తెలువకుండా ఎవరినైనా బాధ పెడితే తప్పుగా భావించద్దు,అని అన్నారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బదిలీ పై వెళ్లడం జరుగింది.అని అన్నారు ఎంపీపీ ప్రకాష్ రావు మాట్లాడుతూ మండలంనికి కొన్ని సంవత్సరంరాలు గా మండలాన్ని అభివృద్ధి చేసేందుకు సహకరించి జిల్లా స్థాయి వరకు మంచి పేరు తెచ్చి ఉత్తమ ఎంపీడీఓ అవార్డు తీసుకోని మంచి పేరు తీసుకు వచ్చారని.వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలలో కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, మండలం అధికారులు, వైస్ ఎంపీపీ,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ టౌన్, మార్చి15, మేజర్ న్యూస్ : డివిజన్ లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథకంలో తీసుకెళ్తానని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హన్మకొండ 49 వ డివిజన్ లో శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రగతి నగర్ కాలనీ, నాగేంద్ర నగర్లో పర్యటించి డివిజన్ లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రగతినగర్ కాలనిలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సి సి రోడ్డు , డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. డివిజన్లోని స్థానికులు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కోరగా త్వరలోనే ఇళ్ల పట్టాలు





ఇప్పిస్తామని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు.ఈ సందర్బంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రారంభమైందని ప్రజల అభ్యున్నం తికి సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్, కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, రాజమల్లా రెడ్డి, మాజీ కార్పొరే టర్ ఏ. నాగరాజు, కట్ల రఘుపాల్ రెడ్డి, వంగాల తిరుపతి రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, నాగపురి కారం, బోనాల సత్యం, సయ్యద్, వి. అరుణ తదితరులు పాల్గొన్నారు.





## 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి

జనగామ అర్బన్, మార్చి 15, సూర్య న్యూస్: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు తప్పనిసరిగా పొందాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో వినియోగదారుల ఫోరం సమావేశాన్ని పురస్కరించుకొని పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడారు. ఓటు హక్కు నమోదుపై ప్రతి ఒక్కరికి అవగాహన పరచాలని అత్యధిక ఓటు నమోదు శాతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్వీప్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఫ్లెక్సీని ప్రదర్శింపజేసి విద్యార్థిని విద్యార్థులను చైతన్య వంతులను చేశారు. ఈ స్వీప్ కార్యక్రమంలో జెడ్పి సీఈవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు వినోద్ కుమార్, రోజా రాణి, ప్రసాద్, ఇస్మాయిల్, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులం ప్రిన్సిపాల్ అనిత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో అరుదైన చికిత్స

### ప్రముఖ డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణ్యం

హన్మకొండ టౌన్, మార్చి 15, మేజర్ న్యూస్ : సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో అరుదైన చికిత్స నిర్వహించమని ప్రముఖ డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమ ణ్యం తెలిపారు. గురువారం హనుమకొండ నక్కల గుట్టలోని యశోద క్లినికల్ సెంటర్లో





ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు చెందిన అంజి రెడ్డి పాయిజన్ తీసుకున్న తర్వాత కాంప్లెక్స్ ట్రాచల్ స్టెనోసిస్ సెకండరీ నిర్వహణ కోసం సోమాజిగూడ యశోద హాస్పిటల్లోని డాక్టర్ విశ్వేశ్వరన్ దగ్గర సంప్రదించారు.అతనికి చాలా కాలం నుంచి అనేక కేంద్రాల్లో చికిత్స అందించినా ప్రయోజనం లేకుండా పోయింది.డాక్టర్ విశ్వేశ్వరన్ సంరక్షణ లో అంజి రెడ్డి కి కఠినమైన బ్రోంకోస్కోపీతో పాటు బెలూన్ బ్రోంకోప్లాస్టీతో సంక్లిష్టమైన వాయుమార్గాన్ని పునర్వినియోగపరచడం జరిగింది. యశోద హాస్పిటల్స్ వచ్చిన తరువాత ట్రాకియోస్టోమీ నుండి పూర్తిగా తొలగించబడ్డాడు. తర్వాత తన రోజువారీ కార్యకలాపాలన్నీ చేస్తుకోగలుగుతున్నారు అని తెలిపారు.సోమాజిగూడలోని యశోద హాస్పిటల్లో ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ విభాగం అధునాతన విధానాలతో కూడిన అధునాతన ప్రక్రియలను చేస్తున్నామని డాక్టర్ వివరించారు. ది స్టేట్ ఆఫ్ ఆర్ట్ బ్రోంకోస్కోపీ, థొరోకోస్కోపీ ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, ఎయిర్వే స్టెంటింగ్ లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి అని అన్నారు.అదనంగా యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ అధునాతన ఊపిరితిత్తుల క్యాన్సర్లు, ఊపిరితిత్తుల మార్పిడి సేవలకు నిర్వహణను అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పెరిక కుల కార్పొరేషన్తో అభ్యున్నతి

### గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షుడు వడ్డె రవీందర్

వరంగల్ టౌన్, మార్చి 15, సూర్య న్యూస్: పెరిక కుల కార్పొరేషన్ పెరిక కులస్తుల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడుతుందని గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ వడ్డె రవీందర్ అన్నారు. వెనుకబడిన పెరిక కులాన్ని గుర్తించి, పెరిక కులాభివృద్ధి కోసం మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బి.సి. శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క, జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తూ గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలోని మహాత్మ జ్యోతిబా, సావిత్రీబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన సమావేశంలో గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ వడ్డే రవీందర్ మాట్లాడుతూ పెరిక కుల కార్పొరేషన్ సాధనకోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముత్తినేని వీరయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెరిక కులాభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గౌరవ అధ్యక్షుడు దిడ్డే నరేందర్ మాట్లాడుతూ పెరిక కులస్తులు ఐక్యంగా ఉండి అభివృద్ధి ఫలాలని అందరూ పొందాలని పేర్కొన్నారు. రాష్ట్ర పెరిక కుల సంఘ మాజీ సెక్రెటరీ చింతం లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో పెరిక సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర నాయకుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి పెరిక కులస్తులు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం ఉపాధ్యక్షులు ఆక రాధాకృష్ణ, చింతం యాదగిరి,బేరే వీరన్న, బేరే వీర ప్రతాప్, బి.అనిల్, బి.శంకర్, పోతురాజు రాజేశ్వర్, దొంగరి శ్రీనివాస్, కుంట శ్రీనివాస్ పలువురు రాష్ట్ర, జిల్లా పెరిక కుల నాయకులు, విద్యావేత్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పెండ్యాల మధు

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( మెపా) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నర్సం పేట మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మధుకు ఎన్నిక



నియామక పత్రాన్ని శుక్రవారం మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా మధు మాట్లాడుతూ మెపా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని,ముదిరాజ్ జాతి అభివృద్ధి, ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానన్నారు. రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తానని, అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, డివిజన్ కన్వీనర్ పెండ్యాల ముదిరాజ్, సభ్యులు పిట్టల కుమారస్వామి, నాగేష్, అశోక్ తదితరులున్నారు.

## ప్రజల బాధలను తీర్చిన కాంగ్రెస్ నాయకుడు రంజిత్ కుమార్

ఏటూరునాగారం. మార్చి 15.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలకేంద్రంలోని వోదగూడెం పరిధిలో పలు చేతిపంపులు రిపేర్ లో ఉన్నందున స్థానిక ప్రజలు కాంగ్రెస్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు రంజిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా తన సొంత డబ్బులతో చేతిపంపులు మరమ్మతులు చేపించి ప్రజల ఇక్కట్లు



తీర్చారు. గత ఐదు సంవత్సరాలుగా ఎటూరునాగారంలో పలు వీధులలో వార్డు సభ్యుడుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాలను గెలుచుకున్నాడు.

## ఎస్ఐ ప్రమోద్ కుమార్ను మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



శాయంపేట, మార్చి 15, సూర్య న్యూస్ : శాయంపేట పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ ప్రమోద్ కుమార్ ను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాయంపేట ఎంపిటీసీ -2 దైనంపల్లి జమున సుమన్, మండల నాయ కులు మారపెల్లి మోహన్ , దైనంపల్లి కిరణ్ బాబు ఎస్ఐ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో ఘనంగా సన్మానించారు.

# వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి



## సరైన ఏర్పాట్లు చేయకపోతే అధికారులపై చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 15 మేజర్ న్యూస్: వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడితే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో వేసవిలో మంచినీటి సమస్య నివారణ చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో నీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. గ్రామాల్లో మంచినీటి సమస్య వస్తే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు బావులు, హ్యాండ్ పంప్స్, పైపులైను లీకేజీ మరమ్మతులకు, నూతన పైపులైన్ ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా 3 కోట్ల 91 లక్షల రూపాయల మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను, హ్యాండ్ పంపులను, తక్షణమే మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే గ్రామస్థాయిలో మంచినీటి సమస్యను గుర్తించి నివేదికలు అందజేయాలని అన్ని మండలాలలోని ఎంపీడీవోలను ఆదేశించినప్పటికీ కొన్ని మండలాల ఎంపీడీవోలు జాప్యం వహించారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో మంచినీటి సమస్య ఏర్పడితే సంబంధిత ఎంపీడీవో పూర్తి బాధ్యత



ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి సమస్యలపై నివేదికలు అందజేయడంలో జాప్యం వహించిన మలహర్ మండల ఎంపీడీవోకు షోకాజ్ నోటిస్ జారీ చేయాలని జడ్పీ సీఈఓ కు సూచించారు. శుక్రవారం వరకు 82 గ్రామ పంచాయతీల నుండి పూర్తిస్థాయిలో నివేదికలు అందలేదని సంబంధిత కార్యదర్శులకు వెంటనే షోకజ్ నోటీస్ జారీ చేసి వివరణ అందజేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామాలలోని ప్రతి ఇంటికి కొరత లేకుండా నీరు అందించాల్సిన బాధ్యత ఎంపిడివోలపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి , ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, సిపిఓ శామ్యూల్, డిపిఓ నారాయణరావు, ఉద్యానవన అధికారి సంజీవరావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలి

## హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ. వెంకటరెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 15 ,మేజర్ న్యూస్: వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే ఇతివృత్తం తీసుకుందన్నారు. పెరుగుతున్న ఆహార కల్తీని నిరోధించాల్సిన అవసరముందన్నారు. ఆహార కల్తీ నిరోధానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార కల్తీ, వినియోగదారుల సమస్యలపై దృష్టి సారించాలని వినియోగదారుల హక్కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు. ప్రతి వస్తువు ఆన్లైన్లో లభిస్తున్నాయని, ఈ క్రమంలో ఆన్లైన్లో కూడా నాణ్యత లేని వస్తువులు, మోసాలు జరుగుతున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించుకుంటే ప్రజలకు మెరుగైన సేవలను అందించవచ్చన్నారు. ప్రజల హక్కులకు భంగం కలగకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వినియోగదారుల సంఘాల సహకారం తీసుకుంటామన్నారు. కన్స్యూమర్ ఫోరమ్స్ వినియోగ దారులకు అందిస్తున్న సేవల పట్ల అభినందనలు తెలియజేశారు. వినియోగదారుల ఫిర్యాదుల కోసం సెల్ ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, పౌరసరఫ రాల శాఖ కార్పొరేషన్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఏఎస్వో నరసింహారావు, డిటీలు రోజా రాణి, కృష్ణ, రమేష్, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, జీడబ్ల్యూఎంసీ కాజిపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, వినియోగదారుల ఫోరం ప్రతినిధులు రతన్ సింగ్ ఠాకూర్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రతినిధులు తేరాల యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్

హనుమకొండ టౌన్, మార్చి15, మేజర్ న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.56వ డివిజన్ లోని ఆర్టీసీ కాలనీ ఎస్వీఎస్ హోమ్స్, జవహర్ కాలనీ, ద్వారక సాయి కాలనీ, గోపాలపురంలో సిసి రోడ్లు డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లకు నిర్మాణానికిఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.1వ డివిజన్ పలివెల్పుల గ్రామంలో 10 లక్షలతో నూతనంగా నిర్మించనున్న పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు పెగడపల్లి గ్రామంలో సి.సి రోడ్డు 10లక్షల రూపాయలతో నిర్మించబోతున్న పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 66వ డివిజన్ పరిధిలోని పలు గ్రామాలలో పెంబర్తి గ్రామంలో 20లక్షల రూపాయల వ్యయంతో సి.సి రోడ్డు పనులకు, గుంటూరు పల్లె గ్రామంలో 4లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులు, నాగారం గ్రామంలో 10 లక్షల రూపాయలు సి.సి రోడ్ల పనులు, సీతంపేట గ్రామంలో 5 లక్షల రూపాయలు సి.సి రోడ్ల పనులు, 13.50 రూపాయల తో సి.సి రోడ్ల పనులు, ఎల్లపూర్ గ్రామంలో 13.5 లక్షలు రూపాయల పనులు, జయగిరి గ్రామంలో 3లక్షల రూపాయలతో సిసి రోడ్, 2 లక్షల రూపాయలతో నిర్మించబోతున్న రెండు బోర్లు, అన్నాసాగర్ గ్రామంలో 12 లక్షల రూపాయలతో సి.సి రోడ్ల, మడిపల్లి గ్రామంలో 7.5లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు, ప్రభుత్వ పాఠశాలలోని మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం పలు గ్రామాల్లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను



లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు పింగిలి నరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్ళపల్లి తిరుపతి,కార్పొరేటర్ అరుణకుమారి , చిర్ర నరేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, రైతు రాజు, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు సౌరం చరణ్, వివిధ గ్రామాల గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.